మన హీరోల సంగతి యం. జి. ఆర్ కెలా తెలుసు?

ప్రయత్నాలు వుండకూడదనీ సలహా యిచ్చారు. కళాకారుల మధ్య విరోధాలూ కలతలూ వుండకూడదన్నారు. అసలు యం. జి. ఆర్. కు మన హీరోల మధ్య కలతలూ వైరుధ్యాలూ వున్నాయని ఎవరు చెప్పారో ఎప్పుడు చెప్పారో అర్ధం కాదు! ప్రారంభోత్సవానికి నాగేశ్వర్రావు రాక పోవడంతో అనుమానించి వుంటారాయన! 'ఏవో' వున్నాయని ఎవరో చెప్పివుండచ్చు కూడా! ఆ చెప్పినవాళ్ళెవరు? అ. ఆలోచిస్తే చిన్నవాళ్ళెవరో గాని-పత్రికలవాళ్ళు గాని అయివుండరనడం ఖాయం. కారణం యం. జి. ఆర్. హైద్రాబాద్ వెడితే- సహజంగా ఆ 24 గంటలూ ఆయన చుట్టూ వుండేది మంత్రులూ పెద్ద నటులూ పెద్ద వాళ్ళే తప్ప మరొకరు వుండడానికి అవకాశం లేదు!

హీరోల మధ్య కలతలు లేకపోవచ్చు. ఉండవచ్చు. అవి వారి వ్యక్తిగత విషయాలు. మరొకళ్లు తీసుకోవలసింది వారి వారిలోని 'మంచీ' 'సేవా' మాత్రమే. అయినప్పుడు ఆ హీరోల మధ్య కలతలున్నాయని శ్రీ యం. జి. ఆర్. లాటి మహామహుణ్ని నమ్మించి గాయపరచిన మహానుభావులు ఎవరు? యం. జి. ఆర్. వంటి అహూతులైన పెద్దలు అలా అనుకుని ఎంక్వైరీచేసే పరిస్థితిని సృష్టించింది ఎవరు?

శ్రీ పుండరీకాక్షయ్యగారు చెప్పినట్టుగా హీరోల మధ్యవుండే వ్యక్తిగత విషయాల్ని పత్రికలు వదిలేస్తాయి. కాని యం. జి. ఆర్. లాటి పెద్దలు ఆ సబ్జక్టునే తెచ్చి మాట్లాడుతూ 'అది ఉచితం' 'ఇది కాదు' అంటుంటే వాటిని ప్రచురించకుండా పత్రికలు ఎలా వుంటాయి? పెద్దలు మాట్లాడే మాటలకు ప్రచారమివ్వడానికే కదా పత్రికలు వున్నది? పెద్దలు మాట్లాడే సారాంశాన్ని ప్రచురిస్తూ పత్రికలు చిన్న 'కామెంట్రీ' చేస్తూ వుంటే—"అదిగో పత్రికలు అనర్ధాలు సృష్టిస్తున్నాయి" అని ...పోసుకోవడం సమంజసమా?


ఇకనుంచి యం. జి. ఆర్. బోటి పెద్దలు కూడా హీరోలలోని 'మంచి'నీ 'సేవ'నూ మాత్రమే తీసుకుని మాట్లాడితే బాగుంటుంది గాని 'కలతల్ని' గురించి మాట్లాడడం మంచిది కాదు. ఆ విధంగా వాటిని (కలతలు వుంటే) రెచ్చగొట్టడమే అవుతుంది.

చిన్నవాళ్ళకి (పత్రికలకు) ఒక నీతీ పెద్దలకు మరో నీతీ వుండదు. అందరూ కూడా శ్రీ పుండరీకాక్షయ్య మాటల్నీ సలహాల్నీ మన్నించాలి. నాడే మన హీరోలలో సఖ్యతకు నాంది ఏర్పడుతుంది అసలు వైరుధ్యాలు అంటూ వుంటే?

• • •

రాష్ట్రపతి బహుమానాలనందుకున్న దక్షిణ భారతదేశంలోని ఉత్తమ నిర్మాతల్ని దర్శకుల్ని సంగీత దర్శకుల్ని రచయితల్ని నవంబరు 20వ తేదీని మద్రాసులోని దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలివారు తమ భవనంలోని థియేటర్లో సన్మానించారు. తమిళ తెలుగు కన్నడ మళయాళ కళా స్రష్టలందరూ యిందులో పాల్గొన్నారు తమిళ నటులు శ్రీ యం. జి. ఆర్. స్వయంగా, ప్రత్యేకంగా తను తెచ్చిన పుష్పమాలలతో విజేతల్ని అలంకరించారు. శ్రీ శివాజీ పనుపున యిద్దరు పెద్దలు వచ్చి అదే విధంగా విజేతల్ని పుష్పమాలాలంకృతుల్ని చేశారు. సన్మానితుల్లో అమెరికా - రష్యాలకు కళాకారులుగా యాత్ర తిరిగి వచ్చినవారు కూడా వున్నారు. తెలుగు నిర్మాతలు (సుడిగుండాలు) నాగేశ్వర్రావు హాజరు కాక పోగా శ్రీ ఆదుర్తి సన్మానాన్ని అందుకున్నారు. తెలుగు నటీనటులెవరూ దాదాపు రాలేదనే చెప్పవచ్చును. అమెరికా వెళ్ళి వచ్చిన స్టేజి నటుడు శ్రీ గోపాలకృష్ణ (తమిళం) చక్కని యింగ్లీషులో నాలుగు ముక్కలు మాట్లాడుతూ తాను హాలివుడ్ మహా నటీనటుల్ని నిర్మాతల్ని కలుసుకున్నాననీ-వారికి తమిళ తెలుగు కన్నడ మళయాళ యిత్యాది భాషలున్నాయనీ (భారతదేశంలో) వారు కూడా తమ తమ భాషల్లో చిత్రాలను తీస్తున్నారనీ ఎంతమాత్రం తెలియకపోగా తను చెబితే ఆశ్చర్యపోయారన్నారు! కనుక యింక ముందైనా మనం వున్నామనీ మనకీ ఒక ఉనికి ఉందనీ ఆ దేశాలవారు గ్రహించేలా సినిమా వ్యాపారం జరగాలని కోరారు. పది లక్షలు సంపాదిస్తే హిమాలయ 'శిఖరాగ్రం' అధిరోహించినట్టుగా మురిసిపోయి అహంకారం పెంచుకునే అనేకమంది దక్షిణ భారతదేశపు నిర్మాతలకు గోపాలకృష్ణ పాడిచిన "వాంఛ" హృదయాలకు నాటితే బాగుంటుంది. పోతే-యీ సన్మాన సభకు ఆధ్వర్యం వహించిన శ్రీసుందర్లాల్ నహతా చక్కటి సందేశమిచ్చారు దక్షిణ భారతదేశంలోని నిర్మాతలకు.

"కొన్నేళ్ళకు ముందు స్టార్స్ వుంటే సినిమాలకు రాబడి వచ్చేది. ఇప్పుడు స్టార్ వేల్యూ వున్న చిత్రాలకంటే ఆ వేల్యూ లేని కొత్తవాళ్ళు నటించిన చిత్రాల్నికూడా జనం విరివిగానే చూస్తున్నారు. అన్ని భాషల పరిశ్రమల్లోనూ కూడా ఈ మార్పు వచ్చింది. కథ, దర్శకత్వం వగైరా బాగుంటే స్టార్స్ నటించారా లేదా అన్న



KAGADA Regd. No. M. 7567


Certified by the Registrar of News Papers. The Ministry of I. B. Govt. of India as No. R. N. 8223/57

ఫిలిం పరిశ్రమకు సుందర్లాల్ సూక్తులు

ప్రశ్న యిప్పుడు ప్రజల్లో లేదు. కథా కథనం, యితర హంగులూ బాగుంటే ఎవరు నటించినా ఒకలాగే ఆదరిస్తున్నారు ప్రజలు. కొత్త నటీనటులతో కొత్త దర్శకులతో కొత్త పోకడలతో వచ్చే చిత్రాలు పాత వాళ్ళ చిత్రాలకూ ఆ కలక్షన్స్‌కూ ఏమీ తీసిపోవడం లేదు. ఇది మనం అందరం చూస్తున్నదే. మనకు 50 కోట్ల మంది ప్రేక్షకులు వున్నారు. ఇంతటి అదృష్టం-సినిమా వ్యాపారానికి చెందినంత వరకూ ప్రపంచంలో యే దేశానికీ లేదు. ఒక్క మన దేశానికే వుంది. కనుక యిటీవల వచ్చిన యీ గొప్ప మార్పుకు అనుగుణంగా తక్కువ వ్యయంలో చిత్రాలు నిర్మిస్తే బాగుంటుంది." అని సలహా యిచ్చారు శ్రీ సుందర్లాల్ అసంఖ్యాకులైన ఫిలిం వణిక్ప్రముఖులకు.

మరికొంత భాషా వేగాన్ని పెంచుతూ శ్రీ సుందర్లాల్ నహతా "ప్రపంచంలో వున్న అనేక రకాల వ్యాపారాలకంటె సినిమా వ్యాపారం చాలా లాభసాటి అయినది. సక్రమంగా సజావుగా వ్యాపారం చేసుకోగలవాడికి ఎవడికీ యిందులో నష్టం రాదు. ఆ విధంగా పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందింది కూడా. రోజు రోజుకీ నిర్మాతల సంఖ్యా వారి ఉనికీ పెరిగింది. లక్షలు ఆర్జిస్తున్నారు. సినిమాను వ్యాపారంగా తీసుకుని చేసుకున్న వాడెవడూ యిక్కడ దెబ్బతిని అవస్థ పడడం లేదు. తెలివిగా వ్యాపారం చేసుకుంటే నష్టపోవడానికి మనకేమి ఖర్మ?! మనకు 50 కోట్ల మంది ప్రేక్షకులు వున్నారు!" అన్నారు సభికుల హర్షధ్వానాల మధ్య

పేరు పేరునా-ఘట్టం ఘట్టంగా-వివరించి చెప్పకపోయినా శ్రీ సుందర్లాల్ ప్రతి వాక్యంలోనూ ఎంతో విమర్శాదృష్టితో కూడిన సూచనలు చేశారనక తప్పదు. విషయాన్ని వివరిస్తూ పోతే చివరికి అది వ్యక్తిగతంగా పోయి కొందరు ప్రముఖ నటీనటులు బాధ పడవచ్చు. ఆ దృష్టితోనే కావచ్చు శ్రీ సుందర్లాల్ భావగర్భితంగా నగ్నసత్యాన్ని వెల్లడించారు అసంఖ్యాకంగా ఆసీనులైన నిర్మాతలకూ దర్శకులకూ. ఆయన మాటల్లో సత్యాన్ని స్వానుభవంగా ఎందరో గ్రహించారు అన్ని విధాలా కూడా. ఇంకా గ్రహించవలసిన వాళ్ళు క్రమంగా గ్రహిస్తారు. నాడే యిది అసలైన సరైన పరిశ్రమ అవుతుంది.



Edited & Published by K. Kameswara Sarma, at 13. Sivaji St., Madras-17, and Printed by B. V. Narasimha Rao at Sri Krishna Chitra Printers, 7. Nageswara Rao Road, Madras-17